# శివాజీ జీవితం - పరిపాలనా విధానం

-ఐ.ఎల్.ఎన్. చంద్రశేఖర్ రావు

చరిత్రశాఖాధ్యక్షులు

ప్రభుత్వ పురుషుల కళాశాల (అటానమస్)

కడప




# ఛత్రపతిశివాజి

## (1627 - 1680)

- క్రీ.శ. 1627 లో శివనీర్ దుర్గంలో జననం




- తండ్రి - షాజీభాన్స్‌లే, తల్లి - జిజియాబాయి
- షాజీభాన్స్‌లే పూనా జాగీర్దారు
- కుటుంబ కలహాలు, అస్థిర రాజకీయ పరిస్థితులు, ఉద్యోగ కారణాల వల్ల చిన్న తనంలోనే శివాజీ తండ్రికి దూరం

- షాజీభాన్స్‌లే భార్యకు, కుమారుడికి పూనా దుర్గాన్ని యిచ్చి దాదాజీ కొండదేవ్‌ను సంరక్షకుడు గా నియామకం
- భాన్స్‌లే బిజాపూర్ కొలువులో ఉద్యోగం

- చిన్నతనంలో శివాజీ పై ముగ్గురు వ్యక్తులు ప్రభావం

1. తల్లి జిజియాబాయి



# 2. సంరక్షకుడు దాదాజీ కొండదేవ్



# 3. హిందూ సంస్కర్త సమర్థ రామదాసు



- 1642 నాటికి శిక్షణ పూర్తి
- ఇతర ప్రాంతాలపై దండయాత్ర చేసి రాజ్య విస్తరణకు ప్రయత్నాలు ప్రారంభం
- 1645 లో అనుచరులతో “రాయిరేశ్వర్ దేవాలయం”లో స్వధర్మ రక్షణ కోసం ప్రమాణం

## తొలి ఆక్రమణలు: (1644-53)

- 1646లో తోరణపై విజయం
- 1648లో చకన్, కొండానా, పురంధర్, బారామతి, సూపాల స్వాధీనం.
- 'కళ్యాణ్' ముట్టడి - బీజాపూర్ సుల్తాన్ భాన్స్లేను బంధించాడు
- దీనితో బీజాపూర్ పై దండయాత్రల నిలుపుదల - ఇతర ప్రాంతాలపై దృష్టి

## మలి దండయాత్రాలు: (1653-57)

- 1656 లో మోరేవంశంవారిని ఓడించి జావలి ఆక్రమణ
- 1657 కొంకణ్ పై దాడి విజయం
- 1660 లో కొల్హాపూర్ స్వాధీనం
- 1660లో జంజీర సిద్ధీలను ఓడించి జంజీర ప్రాంతం ఆక్రమణ
- తర్వాత బిజాపూర్, మొఘల్ రాజ్యాలపై దృష్టి

# బిజాపూర్ - అఫ్జల్ ఖాన్: (1659)

- అఫ్జల్‌ఖాన్ నాయకత్వంలో
  దండయాత్ర -
  ప్రతాపగడ్ చేరిక
- కృష్ణాజీ భాస్కర్
  రాయబారం



## మొగలులతో యుద్ధాలు:

- మొగల్‌పాలకులతో మొదటవైరంలేదు
- సంధి చేసుకుని తండ్రిని విడిపించమని శివాజీ కోరాడు
- వీలు కాలేదు
- 1656-57ల్లో ఔరంగజేబు బీజాపూర్‌పై దాడి చేసినప్పుడు శివాజీ సహకారం కోరాడు

- తనను స్వతంత్ర రాజుగా గుర్తిస్తే సహాయం చేస్తానని శివాజీ షరతు
- ఔరంగజేబు సరైన సమాధానం యివ్వలేదు
- దీనితో శివాజీ మొగల్ ప్రాంతాలపై దాడి 1657 జున్నార్ ప్రాంతాన్ని కొల్లగొట్టాడు
- దీనితో ఇరువురి మధ్యవైరం

## షాయిస్థఖాన్ (1662):

- మొగల్ సేనలు పూనావరకు నడిచి పూనా ఆక్రమణ -
- శివాజీ కొంకణ్ కు చేరి యుద్ధ ప్రయత్నాలు
- శివాజీ 1662 ఏప్రిల్ 15 రాత్రి 400 మంది సైనికులతో పూనా చేరిక
- షాయిస్థఖాన్‌పై దాడి - ఖాన్ కుడి చేతి బొటన వేలు ఖండన

- ఖాన్ పారిపోయాడు - సైన్యం చెల్లాచెదురు
- పూనాను శివాజీ పునరాక్రమణ
- సూరత్‌పై శివాజీ దాడి - దోపిడి

## రాజాజయసింగ్ (1665):

- కోపోద్రిక్తుడైన ఔరంగజేబు రాజాజయసింగ్ నాయకత్వం లో దాడి
- అనేక దుర్గాలతోపాటు పురంధర్, రాయగఢ్ జయసింగ్ స్వాధీనం
- ఓటమి తప్పదని గ్రహించిన శివాజీ సంధికి సిద్ధం



# పురంధర్ సంధి(1665):

1. 23 దుర్గాలు మొగలుల వశం
2. బీజాపూర్‌తో మొగలులు చేసే యుద్ధాల్లో సహాయానికి అంగీకారం
3. శంభాజీని మనసబ్‌దారుగా చేసేందుకు అంగీకారం

# మొగల్‌దర్బారుసందర్శన

# (1666)



- 1670 - 74 లో రాజ్యం పునరాక్రమణ
- గత్యంతరంలేని ఔరంగజేబు శివాజీని రాజుగా గుర్తించాడు




# పట్టాభిషేకం (1674):

- రాయుగఢ్‌లో 1674 జూన్ 16 వ పట్టాభిషేకం
- “ఛత్రపతి” అని బిరుదు స్వీకారం
- రాజ్యానికి “ స్వరాజ్యం ” అని పేరు

# ఇతర ఆక్రమణలు (1677 - 78)

- కర్ణాటక ప్రాంతంపై దండయాత్ర
- బళ్ళారి, బెంగుళురు, వెల్లూరు, జింజి ఆర్నిల ఆక్రమణ
- వీటన్నింటి వల్ల శివాజీ రాజ్యం సువిశాలమైంది



## పరిపాలనా విధానం:

" శివాజీ మహారాష్ట్ర జాతి నిర్మాత మాత్రమే కాదు మధ్యయుగ భారతదేశ చరిత్రలో గొప్ప పాలనాదక్షుడు "

- ఆచార్య జె.ఎన్.సర్కార్

## అష్టసూత్రాలు:

1. కోటలను సుశిక్షితులైన సైనికులు అన్ని
వేళలా రక్షిస్తూ వుండాలి.
2. ఉద్యోగులకు భూములకు బదులు వేతనాలు
యివ్వవలెను.
3. వంశపారం పర్యంగా కాకుండా నైపుణ్యాన్ని బట్టి
ఉద్యోగంలో నియామకం
4. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పన్ను వసూలు

5. భూమి శిస్తును వేలం వేయరాదు

6. ప్రభుత్వ వ్యవహారాలు వేరువేరు

విభాగాలుగా విభజించాలి.

7. వర్ణ భేదం పాటించరాదు

8. మిగులు బడ్జెట్ వుండవలెను

# కేంద్రప్రభుత్వం:

- చక్రవర్తి సర్వాధికారి



## అష్ట ప్రధానులు:

1. పీష్వా - ప్రధానమంత్రి
2. అమాత్యుడు - ఆర్థిక మంత్రి
3. మంత్రి - ఆంతరంగిక వ్యవహారాలు
4. సచివుడు - సమాచార శాఖా మంత్రి
5. సేనాపతి - సైనిక వ్యవహారాలు
6. సుమంత్ - విదేశీ వ్యవహారాల శాఖ
7. పండితారావుధానాధ్యక్షుడు - దానా ధర్మాలు మతపరమైన వ్యవహారాలు
8. న్యాయాధీశుడు - న్యాయశాఖా మంత్రి

## పరిపాలనా విభాగాలు:

- స్వరాజ్యం ➡ ఉపరాజ్యాలు ➡ ప్రాంత్‌లు ➡ తరఫ్‌లు (పరగణా) ➡ గ్రామాలు

## ఉపరాజ్యం:

- రాజప్రతినిధి/వైశ్రాయ్/రాష్ట్రాధిపతి
- సహాయంగా ఉద్యోగులు

**ప్రాంత్‌లు:**

- ముఖ్యదేశాధికారి/సుబేదార్
- సహాయంగా 8 మంది అధికారులు

**తరఫ్:** తహసిల్దారు

**గ్రామం:** పటేల్, కులకర్ణి

(వంశపారం పర్యంగా నియామకం)

## భూమిశిస్తు విధానం:

- పర్వతములతో నిండివున్నా నిర్ధిష్టమైన భూమిశిస్తు విధానం అమలు
- భూమిని సర్వే చేయించాడు అందుకు 'కథి' అనే కొలబద్ద ఉపయోగం
- భూమిపై రైతులకు హక్కును కల్పిస్తూ పట్టాలు
- ఫలసాయాన్ని బట్టి 1/40 వంతుగా శిస్తు నిర్ణయం

- తర్వాత చిల్లర పన్నులు రద్దు - భూమిశిస్తు 1/30 వంతుకు పెంపు
- ధనరూపం లేదా ధాన్యరూపంలో చెల్లించవచ్చు
- వ్యవసాయాభివృద్ధికి కృషి - రైతులకు ఋణాలు వాయిదాల పద్ధతిలో వసూలు

## చౌత్, సర్దేశ్‌ముఖి:

- చరిత్ర కారుల్లో భిన్నాభిప్రాయాలు
- సరిహద్దు, పొరుగు రాజ్యాల నుంచి వీటి వసూలు
- చౌత్ ను 1/4 వంతు
- సర్దేశ్‌ముఖి 1/10 వంతుగా వసూలు

## సైనిక వ్యవస్థ:

- అనేక సంస్కరణలు
- మొదట్లో స్థిరసైన్యం లేదు
- మొదటిసారిగా స్థిరసైన్యం ను శివాజీ ఏర్పాటు చేశాడు

- 30/40 వేల అశ్వీకదళం, లక్ష కాల్బలం
- 1260 గజదళం
- 3000 - ఒంటెదళం వీటితో పాటు
  నౌకాదళం, ఫిరంగిదళం వుండేవి.
- సేనాపతి - సైన్యాధ్యక్షుడు



# అశ్వికదళంలో రెండు భాగాలు

1. బర్గీలు-ఆయుధాలు, గుర్రాలు ప్రభుత్వమే ఇస్తుంది.
2. శిలహ్‌దారులు - సైనికులే సమకూర్చుకోవాలి.

# అశ్వీకదళం - విభాగాలు:

1) 25 అశ్వీకులు - హవల్ దార్

2) 5 హవల్ దార్‌లు - జుమ్లాదార్

3) 10 జుమ్లాదార్‌లు - హజరీ

4) 5 హజరీలు - పాంచ్‌హజరీ

5) పాంచ్ హజారీలు - సర్‌నాబత్

## కాల్బలము - విభాగాలు:

1) 9 సైనికులు - నాయక్

2) 5 నాయక్‌లు - హవల్ దార్‌లు

3) 3 హవల్ దార్‌లు - జుమ్లాదార్

4) 10 జుమ్లాదార్‌లు - హజరీ

5) 7 హజరీలు - పాంచ్‌హజరీ

6) పాంచ్ హజారీలు - సర్‌నాబత్

# యుద్ధనిబంధనలు - నీతి:



- కోటలును సుశిక్షుతులైన సైన్యంతో రక్షణ
- 280 కోటల నిర్మాణం - రక్షణ చర్యలు
- యుద్ధాల్లో శివాజీ స్వయంగా నాయకత్వం
- యుద్ధ సమయాల్లో స్త్రీలను, పిల్లలను,  వృద్ధులను హింసించరాదు మతపరంగా హింసించరాదు
- కళ్యాణ్ ముట్టడి లో ముల్లామ్మహమ్మద్ కోడలు - బంధీ - గౌరవ మర్యాదలు

## న్యాయపాలన:

- ప్రత్యేక శ్రద్ధ
- కేంద్రంలో న్యాయాధీశుడు
- గ్రామాల్లో గ్రామధికారులు,

  పంచాయితీలు
- సంప్రదాయ పద్ధతులు

# మత విధానం

- 1680 ఏప్రిల్ 3 న అస్వస్థత కారణంగా శివాజీ మృతి



- గొప్ప యోధుడు స్వశక్తి సామర్థ్యాలతో జాగీర్ధారు కుమారుడి స్థాయి నుంచి చక్రవర్తిగా ఎదిగాడు
- నైతిక విలువలకు ప్రాధాన్యతనిచ్చి ఆదర్శవంతుడిగా నిలిచాడు
- మహారాష్ట్ర రాజ్యాన్ని నిర్మించి “మహారాష్ట్ర జాతిపిత గా పేరు పొంది చరిత్రలో శాశ్వత స్థానం పొందాడు.